# ఆరోగ్యాలను హరిస్తున్న భారతీయుల ఆహార అలవాట్లు

## (ఇటీవల ఐసిఎంఆర్ – ఎన్ఐఎన్ సంస్థలు విడుదల చేసిన నివేదిక ఆధారంగా)

మన శరీరంలో జరగాల్సినా ప్రక్రిమలన్నీ సజావుగా జరగడం వల్ల ఆరోగ్య భాగ్యం సిద్ధిస్తుంది. పోషకాహారం తీసుకొనడంతో ఆరోగ్యంతో పాటు శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. అలా జరగని యెడల అనారోగ్యం బారిన పడి ఆసుపత్రి పాలు కావలసిన వస్తుంది. మన తీసుకోవలసిన ఆహారం వయస్సు, లింగ, శారీరక క్రియాశీలత, శారీరక శ్రమ/విధులు లాంటి అంశాలపై ఆధారపడి ఉంటాయి. భారతదేశంలో 74 శాతం ప్రజలకు పోషకాహారం దొరకడం లేదని, ఇటీవల స్థూలకాయ సమస్యలు పెరిగాయని నివేదికలు తెలుపుతున్నాయి. అసంబద్ధ ఆహారపు అలవాట్లతో 05 – 09 ఏండ్ల పిల్లల్లో 5 శాతం,కౌమార యువతలో 6 శాతం వరకు స్థూలకాయ రుగ్మతలతో బాధ పడుతున్నారని, 2 – 10 శాతం వరకు పిల్లలు/కౌమార వయస్కులు డయాబెటిస్/ప్రీ–డయాబెటిస్ బారిన పడుతున్నారని తెలుస్తున్నది.

ఐసిఎంఆర్ – ఎన్ఐఎన్ సంయుక్త నివేదిక :

మనం తీసుకునే ఆహారంలో తృణధాన్యాలు, మిలెట్స్, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పాలు/పాల ఉత్పత్తులు, గుడ్లు, మాంసం, చేపలు, చికెన్, నూనె గింజలు, డ్రై ఫ్రూట్స్ లాంటివి నిర్ధారిత మోతాదులో ఉండే విధంగా జాగ్రత్త పడాలని "ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్)", "నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)" తాజాగా విడుదల చేసిన 148 పేజీల శాస్త్రీయ నివేదిక స్పష్టం చేస్తున్నది. ఉప్పు, చక్కెర, జంక్ ఫుడ్స్‌ను పూర్తిగా తగ్గించడంతో పాటు నూనెలు, కొవ్వు పదార్థాలను మితంగా తీసుకుంటూ ఉండాలని నివేదిక తెలుపుతున్నది. ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 17 పోషకాహార మార్గదర్శకాలను సిఫార్సు చేస్తూ భారత పౌరులు ఎదుర్కొంటున్న 56.4 శాతం వ్యాధులకు కారణం అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లే అంటూ హెచ్చరిక చేస్తున్నారు. జీవనశైలి వ్యాధులుగా గుర్తించబడిన బిపీ, షుగర్, స్థూలకాయం, హృద్రోగాలు లాంటి అసంక్రమిక వ్యాధులకు కారణం అసంబద్ధ ఆహారమే అంటూ నిర్ధారణ చేస్తున్నారు. జీవనశైలి రుగ్మతలకు విరుగుడుగా సమతుల పోషకాహారంతో పాటు తగిన శారీరక వ్యాయామం లేదా శ్రమ అవసరం అవుతాయని సూచిస్తున్నారు. పోషకాహారం, శారీరక శ్రమ విధానాలను వాడితే టైప్–2 మధుమేహం 80 శాతం వరకు నియంత్రించవచ్చని నివేదిక స్పష్టం చేస్తున్నది.

ఐసిఎంఆర్–ఎన్ఐఎన్ సిఫార్సు 17 మార్గదర్శకాలు:

– సమతుల ఆహారంగా అన్ని రకాల పదార్థాలను తగు మోతాదులో తీసుకోవాలి.

– గర్భిణులు, శిశువులకు అదనంగా ఆహారం అందించాలి.

– శిశువులకు తొలి ఆరు నెలలు తల్లి రొమ్ము పాలు అందించాలని, కనీసం 2 ఏండ్ల పాటు రొమ్ముపాలు ఇవ్వాలి.

–ఆరు మాసాలు దాటిన పిల్లలకు తల్లి పాలతో పాటు ఇంట్లో తయారు చేసిన సెమీ–సాలిడ్ ఫుడ్స్ ఇవ్వాలని సూచిస్తున్నారు.

– ఎదిగే పిల్లలు, కౌమార యువత శారీరక ఎదుగుదలకు తగు అదనపు ఆహారం అందించాలి.

– అధిక కూరగాయలు, చిక్కుళ్లు తీసుకోవాలి.

– దిన చర్యలకు అనుగుణంగా తగు మోతాదుల్లో నూనెలు, కొవ్వు పదార్థాలు తీసుకోవాలి.

–ప్రయోజనకర మాంసకృత్తులు, అత్యవసర అమ్మనో ఆమ్లాలను తీసుకోవాలి.

– ఆరోగ్యకర జీవనశైలితో స్థూలకాయం, అధిక బరువులను నివారించాలి.

– ప్రతి రోజు శారీరక వ్యాయామం లేదా శ్రమ ఉండే విధంగా ప్రణాళికలు వేసుకోవాలి.

– ఉప్పును పూర్తిగా తగ్గించాలి.

– సురక్షిత, శుభ్రమైన ఆహార పదార్థాలను తీసుకోవాలి.

– వంట పద్ధతులను తగు రీతిలో మార్చుకోవాలి.

– నీటిని ఎక్కువగా సేవించాలి.

– జంక్, అల్ట్రా ప్రాసెస్డ్, ప్యాకేజ్ ఫుడ్స్ తగ్గించాలి. అధిక కొవ్వులు, చక్కెరలు, లవణం ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి లేదా పూర్తిగా తగ్గించాలి.

– పెద్దలకు అవసరమగు తగు పోషకాహారం అందించాలి.

– ఆహార పదార్థాల ప్యాకెట్లపై సూచించిన విషయాలను చదివి తెలుసు కోవాలి.

సమతుల పోషకాహారం అనగా :

ఒక భోజనంలో అవసరమైన మోతాదులో తృణధాన్యాలు, మిలెట్స్, పప్పులు, చిక్కుళ్లు, డ్రైఫ్రూట్స్, పెరుగు/పాలు/పాల ఉత్పత్తులు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు లాంటి పోషక పదార్థాలు ఉన్నట్లయితే దానిని పోషకాహారం అంటారు. పోషకాహారంలో ఉప్పు, షుగర్, కొవ్వులు, నూనెలు లాంటివి అధిక మోతాదులో అదనంగా తీసుకోరాదు. ఆరోగ్యకర చిరుతిండ్లలో కూరగాయలు, పండ్లు, నట్స్, ఉడికించిన చిక్కుళ్లు లాంటివి తీసుకోవాలి. పోషకాహారంలో సమతుల ప్రోటీన్స్, కాలరీస్, విటమిన్స్, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు తగు మోతాదులో ఉండే విధంగా జాగ్రత్త పడాలి. సాధారణంగా సీజనల్ ఫుడ్స్, ఫ్రూట్స్, ఆయా సమయాల్లో లభించే కూరగాయలు తీసుకోవాలి. రోజుకు రెండు లేదా మూడు సార్లు మాత్రమే భోజనం చేయాలి. భోజనాల మధ్య అసంబద్ధ చిరుతిండ్లు తీసుకోరాదు. రోజుకు 20 – 25 గ్రామ్‌ల లోపు చక్కర తీసుకోవాలి. జంక్ ఫుడ్స్, ఆల్కహాల్ తీసుకోరాదు.

సమతుల భోజనం లేదా "మై ప్లేట్ ఆఫ్ ది డే":

2000 కిలో కాలరీల భోజనంలో 400 గ్రామ్‌ల కూరగాయలు, 100 గ్రామ్‌ల పండ్లు, 250 గ్రామ్‌ల తృణధాన్యాలు, 300 మిలీ పాలు/పెరుగు, 85 గ్రామ్‌ల పప్పులు/చిక్కుళ్లు/మాంసం/చేపలు, 62 గ్రామ్‌ల నట్స్/సీడ్స్/కొవ్వులు/నూనెలు ఉండే విధంగా చూసుకోవాలి. "మై ప్లేట్ ఆఫ్ ది డే" నిమిత్తం 8 రకాల ఆహార పదార్థాలను సూచిస్తున్నారు. తృణధాన్యాలు, మిలెట్స్ విభాగంలో (బియ్యం, గోధుమలు, చిరుధాన్యాలు లాంటివి), పప్పులు (కంది, పెసర, శనగ, మినుములు, రాజ్‌మా లాంటివి), నట్స్ లేదా డ్రైఫ్రూట్స్ (పల్లీలు, బాదాం, పిస్తా, వాల్‌నట్స్ లాంటివి), ఆయా కాలాల్లో లభించే అన్ని రకాల కూరగాయలు/ఆకుకూరలు, పాలు/పాల ఉత్పత్తులు (పెరుగు, మజ్జిగ, పాలు), దుంపలు/రూట్స్ (క్యారెట్, బీట్‌రూట్, రాడిస్, కందలు, ఆలుగడ్డలు లాంటివి), మాంసాహారం (చేపలు, చికెన్, రెడ్ మీట్), సుగంధ ద్రవ్యాలు/మూలికలు (పసుపు, అల్లం, వెల్లుల్లిధబ్బ? , పెప్పర్, దనియా, ఆవాలు, జీలకర్ర, మసాలా, కారం లాంటివి) వస్తాయని తెలుసు కోవాలి. నిత్య భోజనంలో 45 శాతం వరకు తృణధాన్యాలు/మిలెట్స్, 15 శాతం వరకు పప్పులు/గుడ్లు/మాంసం, 30 శాతం వరకు కొవ్వులు, 10 శాతం వరకు నూనె గింజలు ఉంటే సరిపోతుంది. మన దినచర్యలకు కావలసిన శక్తిలో 50 – 70 శాతం వరకు తృణధాన్యాలు, 06 – 09 శాతం వరకు పప్పులు/పాలు/మాంసం/చేపల నుండి అందుతుంది.

చేయగూడనివి, చేయాల్సినవి(డూస్ అండ్ డోన్ట్స్):

ఉప్పు, చక్కెర, కొవ్వులను పూర్తిగా నియంత్రించాలి. ఆల్కహాల్, ధూమపానం, గుట్కా లాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి. తక్కువ పోషక విలువలు ఉంటూనే ప్రమాదకరమైన ఉప్పు, చక్కెర, కొవ్వులు అధికంగా ఉన్న ఆహార పదార్థాలను జంక్ ఫుడ్స్ అంటున్నాం. జంక్ ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్, అల్ట్రా – ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను పూర్తిగా నివారించాలి. నిత్యం శారీరక వ్యాయామం లేదా పని చేయాలి. సమతుల పోషకాహారాన్ని తీసుకోవాలి. ఫుడ్ ప్యాకెట్స్‌ను ఖరీదు చేసే ముందు ఆ ప్యాకెట్‌పై రాసిన సూచనలను/హెచ్చరికలు/సంఘటనాలను పూర్తిగా అర్థం చేసుకోవాలి.

ఆరోగ్యకర జీవనశైలిని పాటించడం ద్వారా అనారోగ్యాలు, అకాల మరణాలు కట్టడి చేయబడతాయి. భారతంలో ఆహార పదార్థాల వినియోగం పెరగడం, శారీరక శ్రమ తగ్గడం, విచిత్రమైన ప్రతికూల ఆహార పదార్థాలకు అలవాటు పడడంతో పోషకాల లోపం ఏర్పడడం, స్థూలకాయ జనాభా పెరగడం, అనారోగ్యం పాలు కావడం సర్వదా కనిపిస్తున్నదని తెలుసుకొని భారతీయ కుటుంబాలు, పౌర సమాజం సమతుల ఆహారం దిశగా అడుగులు వేస్తూ ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములమవుదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# "అందరికీ న్యాయం అందించడం" అనడం ద్వారా సమకాలీన మరియు సాంకేతికతలకు అనుగుణంగా పొందుపరిచిన కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ, మే 24 :దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా; కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు – భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినియం. ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి.

హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి (ఎఖఅ), 1860; క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (అతీఖఅ), 1973; మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872 లను రీప్లేస్ చేయనున్నాయి. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం మరియు వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగింది.

ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం కంటే బాధితులకు న్యాయం అందించడం పైనే దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'అందరికీ న్యాయం అందించడం' పై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించింది. అలాగే గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీమతి. ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగింది.

ఈ వర్క్‌షాప్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ రాజిందర్ చౌదరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన తన పరిచయ సందేశంలో, పత్రికా సమాచార కార్యాలయం మరియు ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు అందించడంలో దాని పాత్రను సంక్షిప్తంగా పరిచయం చేశారు. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ మరియు విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఎఖూ (రిటైర్డ్), మరియు మాజీ ఎఉ ఆఫ్ పోలీస్ అయిన శ్రీ. ఇ. దామోదర్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ సవరించిన క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను మరియు కొత్త మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం మరియు చుట్టూ జరుగుతున్న నేరాల గురించి ఆయన క్లుప్తంగా అందరికీ వివరించారు. తాజా మరియు సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడం ప్రభుత్వం చేసిన మంచి ప్రారంభమని ఆయన అన్నారు. కొత్త చట్టాలలో పేర్కొన్న కమ్యూనిటీ సర్వీస్ శిక్షలు మనకు ఇంతకు ముందు పూర్తిగా తెలియనివి. కొత్త చట్టాల వర్తింపు మరియు నేరాలు మరియు దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై "జోన్ వారీ" విధానంలో న్యాయవ్యవస్థ మరియు పోలీసు శాఖలకు చెందిన పలువురు అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ రిజిస్ట్రార్, డా. నందిని సి.పి., మహిళలు మరియు పిల్లల పై జరుగుతున్న నేరాలు, వాటి దర్యాప్తు ప్రక్రియ, ఎఫ్ఐఆర్‌లు మరియు ఇతర ఫిర్యాదుల ద్వారా నేరాల నమోదు, అరెస్టులు మరియు కస్టడీ, బెయిల్, శిక్షకు సంబంధించిన విధానం, బాధితులు, ప్రకటిత నేరస్థుల పాత్ర గురించి హైలైట్ చేసి మాట్లాడారు.

ఈ క్రమంలోనే డిజిటల్ మరియు ఎలక్ట్రానిక్ సాక్ష్యాలు; అలాగే కంప్యూటర్ మరియు కమ్యూనికేషన్ పరికరాల యొక్క ప్రధాన అంశాలలో, నేరాన్ని నిర్ణయించే సమయంలో మరియు రుజువుల ప్రమాణంగా తీర్పును ఆమోదించే సమయంలో ఒప్పుకోలు రికార్డ్ చేయడంతో పాటు ఇది చాలా ప్రాధాన్యతనిస్తుంది అని అన్నారు. భారతీయ సాక్ష్యా అధినీయం, దీని పూర్వ సంస్కరణ భారతీయ సాక్ష్యాధారాల చట్టం గురించి నొక్కిచెప్పిన డాక్టర్ నందిని, కొత్త క్రిమినల్ చట్టాల ప్రవేశంతో మారిన దృష్టాంతంలో ప్రాదేశిక మరియు ఎక్స్‌ట్రాటెరిటోరియల్ స్వభావం యొక్క సాక్ష్యాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

# ఏసీబీ వలలో రావులపాలెం సీఐ..

అమరావతి, మే 24 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం పోలీస్ స్టేషన్ పై అవినీతి నిరోధకశాఖ అధికారులు శనివారం ఆకస్మిక దాడులు చేశారు. ఏసీబీ వలలో టౌన్ సీఐ ఆంజనేయులు రూ.50వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.

ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గత నెలలో దొరికిన కోడి పందాల నిందితుడు లక్ష్మణ రాజు వద్ద నుండి రూ.50వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో గత్యంతరం లేని స్థితిలో ఏసీబీ అధికారులను లక్ష్మణ్ రాజు ఆశ్రయించారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు పథకం ప్రకారం శనివారం పోలీస్ స్టేషన్ లో లంచం తీసుకుంటుండగా టౌన్ సీఐ ఆంజనేయులును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజమండ్రి ఏసీబీ అధికారులు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు దిశానిర్దేశం



భద్రాద్రికొత్తగూడెం, మే 25 నేటినిజం (ప్రతినిధి) :రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ కొత్తగూడెం జిల్లా నాయకులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో శనివారం మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, హరిప్రియ నాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, మునిసిపల్ ఛైర్మన్ సీతామహాలక్ష్మి తదితర ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ...భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టభద్రులను స్వయంగా కలిసి మహానేత కేసీఆర్ ఎంపిక చేసిన మన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని ఓటేసి గెలిపించవలసిన అవసరం గురించివివరించాలన్నారు. సమీప ప్రత్యర్థి తీన్మార్ మల్లన్న బ్లాక్ మెయిలింగ్ రాజకీయాల గురించి విడమర్చి చెప్పాలన్నారు. ప్రతి ఒక్క ఓటరు పోలింగ్ బూత్ కు ఓటేసే విధంగా, బ్యాలెట్ పేపర్ పై సీరియల్ 3కు ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు 1వేయాల్సిందిగా పట్టభద్రులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు, సలహాలిచ్చారు.

# బెంగళూరు రేవ్ పార్టీ కేసు దర్యాప్తు ముమ్మరం

### –ప్రధాన నిందితుడు వాసు ముఖ్య అనుచరుడు అరుణ్ కుమార్ అరెస్టు

బెంగళూరు మే 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బెంగళూరు రేవ్ పార్టీ కేసు దర్యాప్తు ముమ్మరం అయింది. ప్రధాన నిందితుడిగా ఉన్న వాసు ముఖ్య అనుచరుడు..కేసులో రెండో నిందితుడు(ఏ2) అయిన అరుణ్ కుమార్ ను బెంగళూరు క్రైమ్ బ్రాంచీ పోలీసులు అరెస్టు చేశారు. చిత్తూరు అరుణ్ కుమార్ బెంగళూరులో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. అంతేకాక రేవ్ పార్టీలను కూడా నిర్వహిస్తున్నాడని పోలీసులు గుర్తించారు. ఇదిలావుండగా బెంగళూరులోని బిఆర్ ఫామ్ హౌజ్ యజమాని గోపాల్ రెడ్డికి కూడా సిసిబి పోలీసులు నోటీసులు జారీచేశారు. సోమవారం విచారణకు రావాలని ఆదేశించారు. కాగా రేవ్ పార్టీ నుంచి తప్పించు పారిపోయిన పూర్ణా రెడ్డి అనే వ్యక్తి కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు. బెంగళూరు రేవ్ పార్టీలో 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. వారిలో నటి హేమ, ఆషీ రాయ్ కూడా ఉన్నట్లు తెలిసింది. కాగా మిగతా వారి పేర్లను కూడా పోలీసులు ప్రకటించాల్సి ఉంది.

# రైతుకి పొలంలో దొరికిన విలువైన వజ్రం..



అమరావతి, మే 24 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాకు చెందిన ఓ రైతుకు పొలంలో విలువైన వజ్రం దొరికింది. ఇటీవల కురిసిన వర్షాలకు వజ్రం బయటపడింది. పొలం పనులు చేస్తుండగా కంటపడిన వజ్రాన్ని రైతు భద్రంగా ఇంటికి తీసుకెళ్లాడు. విషయం తెలిసి వ్యాపారులు ఆయన ఇంటి ముందు క్యూ కట్టారు. ఆ వజ్రాన్ని సొంతం చేసుకోవడానికి వ్యాపారులు పోటీ పడడంతో వేలం నిర్వహించారు.

ఇందులో పెరవల్లికి చెందిన ఓ వ్యాపారస్థుడు రూ.5 లక్షల నగదు, 2 తులాల బంగారం ఇచ్చి ఆ రైతు నుంచి వజ్రాన్ని సొంతం చేసుకున్నాడు. అయితే, బహిరంగ మార్కెట్ లో ఆ వజ్రం విలువ రూ.10 లక్షల వరకు ఉంటుందని సమాచారం. ఏటా వర్షాకాలం తొలకరి సమయంలో కర్నూలు జిల్లాలో వజ్రాల కోసం పొలాల్లో రైతులు, కూలీలు, ఎక్కడెక్కడి నుంచో వచ్చిన వారు వెతుకుతుంటారు.

దీనికోసం ప్రత్యేకంగా భూమిని లీజుకు తీసుకుని, కూలీలను పెట్టి వెతికించే వాళ్లు కూడా ఉన్నారు. ఒక్క విలువైన వజ్రం దొరికితే దశ మారిపోయే అవకాశం కావడంతో రైతులు కూడా తమ పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతుంటారు. ఇటీవల కురిసిన వర్షాలకు హంప గ్రామానికి చెందిన రైతు పొలంలో పనులు చేస్తుండగా ఈ విలువైన వజ్రం దొరికింది.

# విజయవాడ జలదిగ్బంధం

అమరావతి, మే 24 :విజయవాడలో కుండపోత వర్షం కురుస్తోంది. ఇవాళ ఉదయం నుంచి వర్షం పడుతుంది. దీంతో రహదారులన్నీ జలయమయ్యాయి. దీంతో లోతట్టు ప్రాంతాలన్ని జలదిగ్బందంగా మారాయి. అలాగే రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

బెంజి సర్కిల్, మొఘల్రాజపురం, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోకి వరద చేరింది.

మరోవైపు అనంతపురం జిల్లా ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బూదగవి చెరువు అలుగు పారుతోంది. విడపనకల్లు మండలంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలాయి. దీంతో 19 గ్రామాలకు రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పెంచలపాడు–పాలికి, పాల్తూరు–గోవిందవాడ గ్రామాల మధ్య వాహన రాకపోకలు నిలిచిపోయాయి. పొలాల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి.

# మణికొండ రెండవ రోజు కొనసాగుతున్న కూల్చివేతలు

రంగారెడ్డి మే 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మణికొండ మునిసిపల్ కార్పొరేషన్ లో రెండవ రోజు కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పంచవటి కాలనీ, పుప్పాల్ గూడ లో అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తున్నారు. నిబంధనలకు విరుద్దంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఆగ్రహంగా ఉన్నారు. భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ముఖ్య మంత్రి కార్యాలయం నుండి మునిసిపల్ అధికారులకు బిల్డర్స్ ఒత్తడి చేయిస్తున్నట్టు సమాచారం. అక్రమ నిర్మాణాల కూల్చివేతలను ఆపడం లేదని అధికారులు తేల్చి చెప్పారు.




# వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై ఓ ప్రేమజంట ఆత్మహత్య



ఖమ్మం మే 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వరంగల్ రైల్వే స్టేషన్ కు సమీపంలో ఓ ప్రేమజంట రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా సారధి నగర్ కు చెందిన ఐలపోగు సుష్మా (17) అనే యువతి, వర ఓంగల్ కాశిబుగ్గ కు చెందిన చెన్నకేశవ అనే యువకుడు గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఏడు మోరీల వద్ద నవజీవన్ ఎక్స్ ప్రెస్ కిందపడి సుష్మా, చెన్నకేశవ ఆత్మహత్యకు పాల్పడ్డారు. యువతి ఘటనా స్థలంలోనే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన యువకుడిని ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అతడు కూడా చనిపోయినట్టు సమాచారం. రెండు మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం ఎంజిఎం ఆస్పత్రికి తరలి ంచారు. సుష్మా కనిపించడంలేదని ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు అయింది. బంధువులకు పోలీసులు సమాచారం అందించారు. మృతుల కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత ఏ కారణంగా ఆత్మహత్యకు చేసుకున్నరనే విషయాలు బయటకు వస్తాయన్నారు. ఐఏఎం. మల్లయ్య, ఎస్ఐ, ఆర్పీ, వరంగల్ రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రేమ వ్యవహారానికి పెద్దలు అడ్డుచెప్పడంతోనే ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# క్రిమినల్ సైకాలజీతో ప్రవర్తిస్తున్న కేజ్రివాల్

**– ధర్మచక్రం సంస్థ అధ్యక్షురాలు కుమారి యామినీ లక్ష్మీ**

హైదరాబాద్ మే 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); స్వాతి మలైవాల్ పైఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అయినా కేజరివాల్ సొంత ఇంట్లో మాట్లాడ్డానికి వచ్చిన తమ పార్టీ మెంబెర్ అయిన స్వాతి మలై?వాల్ ని ఒక లేడీ అనే గౌరవం లేకుండా తన సొంత కుళ్ళు రాజకీయ డ్రామా కోసం తన పి ఏ విభవ్ తో కొట్టిపించడం అత్యంత దారుణం అని ధర్మచక్రం సంస్థ అధ్యక్షురాలు కుమారి యామినీ లక్ష్మీ పేర్కొన్నారు. ఈ దారుణాన్నిఆమె తీవ్రంగా ఖండించారు. ఈ కుట్రలో కేజరి?వాల్ మళ్ళీ మోడీజీ ని ఇరికించే ప్రయత్నం.. వృద్ధులయినా తన తల్లి తండ్రి ని చూపించి జాలి పొందే ప్రయత్నం... ఇవన్నీ ఎందుకు చేస్తున్నారో అనే విషయం ప్రజలు ముఖ్యంగా ఢిల్లీ ప్రజలు గుర్తించారని విజ్ఞప్తి చేసారు. అప్పట్లో నిర్భయ అత్యాచార ఘటన లో ఎంతో ప్రముఖ పాత్ర పోషించి, ఇంకా ఎంతో మంది మహిళలకి సహాయం చేసి ఆదుకున్న స్వాతి మాలివాల్ పై ఈ దుశ్చర్య ని తీవ్రంగా ఖండించారు.. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి కేజరివాల్ ని కఠినంగా శిక్షించాలని.. తప్పు చేస్తే ముఖ్య మంత్రి అయినా శిక్షని అనుభవించాలని యామినీ లక్ష్మి డిమాండ్ చేసారు

# పౌర సరఫరాల శాఖ అవినీతిపై సిబిఐచే విచారణ జరిపించాలి



**-దీని పై కేంద్ర ప్రభుత్వానికి పిర్యాదు చేస్తా**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి 18 ప్రశ్నలతో కూడిన బహిరంగ లేఖ**
**-ముఖ్యమంత్రికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్ననిజ నిర్ధారణ కేమిటి వేయాలి**
**- సిట్టింగ్ జర్జి చే విచారణ జరిపించాలి**
**- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్**

హైదరాబాద్ మే 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పౌర సరఫరాల శాఖ లో జరుగుతున్న అవినీతి పై సంబందిత శాఖా మంత్రి మంత్రి సమాధానం చెప్పలేక దాటవేయడాన్ని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత మూడు రోజులుగా తానూఅనేక ఆరోపణలు చేసాను...ఒక్క దానికి సమాధానం లేదు. మంత్రి సమాధానం చెప్పలేక అధికారులు,కాంగ్రెస్ నేతలతో ప్రెస్ మీట్ పెట్టించారు..నాపై హుజూర్ నగర్ లో పోలీస్ కేసు పెట్టించారు. నేను ఆధారాలతో సహా అవినీతిని బయట పెట్టా.. అయినా మంత్రి నుంచి ఉలుకూపలుకు లేదన్నారు. రాష్ట్రంలో ఖీః రబ్ ట్యాక్స్ నడుస్తుందని (రేవంత్, ఉత్తమ్, భట్టి)ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి 18 ప్రశ్నలతో కూడిన బహిరంగ లేఖను రాసారు అట్టి లేఖను మీడియా కు విడుదల చేసారు.

మహేశ్వర్ రెడ్డి సంధించిన 18 ప్రశ్నలు

1.నిబంధనల ప్రకారం సరైన టైముకు కస్టమ్ మిల్లింగ్ రైసును ఇవ్వకపోవడంతో, డిఫాల్టర్ల జాబితాలో చేరిన మిల్లర్ల లిస్ట్ బయటపెట్టండి. కొందరు మిల్లర్లపైనే చర్యలు తీసుకుని, మిగిలిన వారికే ఈ సీజనులో ధాన్యాన్ని లెవీ కోసం ఇవ్వడం వెనక మతలబేంటి?

2.అనేక జిల్లాలో రైసు మిల్లులు నడవకున్న (ఆపరేషన్ లో లేకున్నా) ..ఉన్నట్లు చూపించడం వాస్తవం కాదా? ... మిల్లులు ఉంటే, దానికి సంబంధించిన కరెంట్ బిల్లులు, అందులో పని చేస్తున్న సిబ్బంది వివరాలు ఉండాలి కదా ... ఆ బోగస్ మిల్లుల్లో స్టాక్ లేకున్నా...సిఎంఆర్ ఇవ్వకుండా...రీ సైక్లింగ్ రైస్ ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఎందుకని? నాలుగైదేళ్లుగా సిఎంఆర్ నిల్వలపై ఆడిట్ జరగని విషయం వాస్తవం కాదా..?

3. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఆదిలాబాద్, నల్గొండ, యాదాద్రి, జగిత్యాల జిల్లాల్లో ఎందరో మిల్లర్ల దగ్గర మిరిచ్చిన స్టాక్ లేకపోయినా ... వారిపై చర్యలు తీసుకోకుండా కాపాడటంలో ఉన్న ఆంతర్యం ఏంటీ... ఇందుకోసం వారి దగ్గర అనేక కోట్ల రూపాయాలు చేతులు మారుతున్న సమాచారం వాస్తవం కాదా?

4. సరైన టైముకు సిఎంఆర్ ఇవ్వకుండా మోసాలకు పాల్పడిన ఎంత మంది మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసారు? అందరిపై ఎందుకు కేసులు పెట్టలేదు ... రెవెన్యూ రికవరీ చట్టం నుంచి కూడా తప్పించుకునేలా మిల్లర్లు వేస్తున్న ఎత్తుగడలకు కౌంటరుగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది?

5. మిల్లర్లు సకాలంలో కస్టమ్ మిల్లింగ్ రైసు ఇవ్వకుండా తీరిగ్గా ఏడాది తర్వాత పిడిఎస్ బియ్యాన్ని కిలో పది రూపాయలకు కొనుగోలు చేసి, వాటిని సిఎంఆర్ గా రీసైక్లింగ్ చేస్తున్నది వాస్తవం కాదా? ఇలా మిల్లర్లు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ పాల్పడుతున్న కుంభకోణం ఎన్ని వేల కోట్లు ఉంటుందని అంచనా?

6.కొందరు మిల్లర్లు ఇలా అప్పగిస్తున్న సీఎంఆర్ బియ్యం, పి.డి.ఎస్ రీసైక్లింగ్ బియ్యం కాదని చెప్పే నైపుణ్యత, టెక్నాలజీ సివిల్ సప్లయిస్ అధికారుల వద్ద ఉన్నదా? రేషన్ షాపులలో ఇప్పుడు బియ్యం ఇవ్వకుండా దానికి బదులుగా వినియోగదారులకు కిలోకు 10 రూపాయాల చొప్పున ఇచ్చి డీలర్స్ చేతులు దులుపుకుంటున్నది వాస్తవం కాదా ... కొన్ని చోట్ల బియ్యం స్టాక్ లేకుంటే బియ్యానికి బదులు ఏదైన బరువు పెట్టి థంబ్ యాక్సిస్ చేస్తున్నది వాస్తవం కాదా.

7.మిల్లర్లు చేస్తున్న ఈ మోసాల వల్ల సివిల్ సప్లయిస్ శాఖకు ఇప్పటి వరకు ఎంత నష్టం వచ్చింది? సివిల్ సప్లయిస్ శాఖ ప్రస్తుతం ఎంత మేరకు అప్పుల్లో ఉంది?... ఎటా ఎంత మేర వడ్డీలు చెల్లిస్తోంది?

8.రైసు మిల్లర్ల వద్ద పెండింగులో ఉన్న ధాన్యాన్ని విక్రయించేందుకు జారీ చేయాల్సిన టెండర్ల కోసం గైడ్ లైన్స్ రూపొందించేందుకు 25 జనవరి 2024 రోజున జి.ఓ. ఎంస్ నంబర్ 01. ప్రకారం, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ఛైర్మన్ గా ఐదుగురు సభ్యులతో కమిటీ వేశారు కదా, మరి అదే రోజు గైడ్ లైన్స్ డిటెల్డ్ నోటీస్ ఎలా ప్రిపేర్ చేశారు...అదే రోజున గ్లోబల్ టెండర్లు ఎలా జారీ చేశారు.

9.మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం 23-02-2024 రోజున కేంద్ర ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీకి గడువు కోరుతూ లేఖ రాసింది. దీనికి కేంద్రం స్పందించి, మే 15 వరకు గడువు ఇస్తున్నట్లు మార్చి 01న లేఖ పంపంది కదా. తెలంగాణకు ప్రత్యేకంగా మే 15 వరకు కేంద్రం గడువు ఇచ్చినా...రాష్ట్ర ప్రభుత్వం ఇదే బియ్యానికి సంబంధించిన వరి ధాన్యానికి 2024 జనవరి 25న టెండర్లు ఖరారు చేయడం వెనుక మతలబేంటి. హడావుడిగా ఒకే రోజులో కమిటీ ఏర్పాటు, గైడ్ లైన్స్ రూపకల్పన, టెండర్లు ఇచ్చేసి, ఫిబ్రవరిలో గడువు పెంచాలని కేంద్రానికి లేఖ రాయడం ఎందుకు. ఇందులో ఏదో గోల్ మాల్ ఉందనే విషయం అందరికీ అర్థమవుతోంది కదా..?

10. ఏప్రిల్ 18న కొందరు రైస్ మిల్లర్లతో జలసౌధలో పౌర సరఫరాల శాఖ మంత్రి, కమిషనర్ మాట్లాడిన అంశాలేంటి. ఆ రోజు మీరు గ్లోబల్ టెండర్స్ అని చెప్పితే, అందులో పాల్గొందామని పంజాబ్, హర్యానా నుంచి వచ్చిన కొందరు ట్రేడర్లును, లోకల్ జి.ఎస్.టి రిజిస్ట్రేషన్, ఆఫీస్ హైదరాబాద్ లో ఉండాలని కండిషన్ పెట్టి తిరస్కరించలేదా... జలసౌధలో జరిగిన మీటింగులో బగాడియా రైస్ ఎక్స్ పోర్టర్స్, గురునానక్ రైస్ అండ్ జనరల్ మిల్స్ వంటి కంపెనీలు టెండరులో పాల్గొనే అవకాశం తమకు కూడా ఇవ్వాలని కోరిన మాట వాస్తవం కాదా..? ఇలా మీరనుకున్న వారికే ఈ టెండర్స్ దక్కేలా చేసింది వాస్తవం కాదా.

11.ఆ రోజున కమిషనరు ... తాను డైరెక్టర్ జనరల్ స్థాయి పోలీస్ ఆఫీసరును అని ట్రేడర్లను భయపెట్ట లేదా ? వేరే రాష్ట్ర ట్రేడర్లను తప్పించి మీరనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టారు. ఆ రోజు టెండర్ రేటు క్వింటాలు ధాన్యానికి రూ.2007 గా ఖరారైంది కదా... ఈ రేటును రూ. 2223 కు పెంచి, అంటే రూ. 216 అదనంగా ప్రతి క్వింటాలుకు ఇవ్వాలని మీరు డిమాండ్ చేసింది వాస్తవం కాదా...? దాని కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసుకున్నది వాస్తవం కాదా..? దాంతో రైసు మిల్లర్ల అసోసియేషన్ నేతలు భయపడి మీరు ఖరారు చేసిన మొత్తానికి అంగీకరించింది వాస్తవం కాదా .... ఇలా మిల్లర్లను భయపెట్టి కేసులు పెడతామంటూ అరాచకం చేసింది వాస్తవం కాదా ..?

12.ధాన్యం టెండర్లు దక్కించుకున్న బిడ్డర్లను మధ్యలో పెట్టి మిల్లర్లతో వసూలు దందా చేస్తున్నది వాస్తవం కాదా ... బిడ్డర్ల కలెక్షన్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, కానీ మిల్లర్ల దగ్గర వసూళ్ల కోసం టాస్క్ ఫోర్స్ ను అడ్డంపెట్టుకుని భయపెడుతున్నది వాస్తవం కాదా ...కోట్లాది రూపాయాలు చేతులు మారిన సంగతీ వాస్తవం కాదా...?

13.ఏప్రిల్ 18నాడు జలసౌధాలో మీరు అపాయింట్ చేసిన కాంట్రాక్టర్లతో వంద రూపాయాల స్టాంప్ పేపర్ పై ఎంవోయూ చేయించి, మిల్లర్లతో బలవంతగా అగ్రిమెంట్ క్వింటాకు 2007గా ఉన్న బిడ్ ధరను రూ.2223కు పెంచి, అదనంగా రూ.216 కు అగ్రిమెంట్ చేయించిన మాట వాస్తవం కాదా..అంటే 35 లక్షల మెట్రిక్ టన్నులకు 216 రూపాయాల చొప్పున దాదాపు 800 కోట్ల రూపాయాలు అదనంగా వసూళ్ల మాట వాస్తవం కాదా. ఇవి ఎవరి ఖాతాలోకి వెళ్లాయి.

14.టెండర్లు దక్కించుకున్న బిడ్డర్లు 68 రోజులైనా ధాన్యాన్ని లిఫ్టు చేయలేదని ఏప్రిల్ 30న వారికి నోటీసు ఇచ్చారు కదా, టెండర్ల నిబంధనల ప్రకారం బిడ్డర్లు 23 మే 2024 లోపల మెటీరియల్ ను లిఫ్టు చేయాలి. మరి గడువు ముగిసింది కదా...మెటీరియల్ లిఫ్టు చేయకుంటే టెండర్ నిబంధన ప్రకారం వారికిచ్చిన కాంట్రాక్ట్ ని రద్దు చేసి ఈఎండీని ఫోర్ ఫిట్ చేస్తామని ప్రభుత్వం చెప్పింది కదా. మరి చేసిందా.

15.మరో అంశం సన్న బియ్యంలో కూడా స్కామ్ జరిగింది. సన్న రకం వరి ధాన్యం 2022 – 23 స్టాక్ ను కాంగ్రెస్ సర్కారు క్వింటాలుకు రూ.2259/- చొప్పున లక్షా 59 వేల టన్నుల ధాన్యాన్ని అమ్మేసింది. అంటే సీఎంఆర్ కింద బియ్యం తీసుకుంటే ప్రభుత్వానికి లక్షా 59వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే లక్షా ఆరు వేల 530 మెట్రిక్ టన్నుల బియ్యం వచ్చేవి కదా. అంటే సన్న బియ్యం క్వింటాలుకు రూ.3500/ – లోపే లభించేవి. ఈ బియ్యం కనీసం నాలుగైదు నెలలు మనకు సరిపోయేవి. ఈ సీజన్ లో సేకరించిన సన్న వడ్ల ద్వారా కూడా రేపుఅవసరమైన సన్న బియ్యాన్ని మిల్లింగు చేసుకునే వీలుండేది కదా.

16.ఇలా అందుబాటులో ఉన్న ఈ ధాన్యం వనరులను వాడుకోకుండా, ఇపుడు విద్యార్ధులకు సన్న బియ్యం భోజనం పేరుతో రెండు లక్షల 20 వేల టన్నుల సన్న బియ్యాన్ని పది శాతం నూకలు ఉన్నవి, క్వింటాలుకు రూ.5700/- చొప్పున కొనుగోలు ఎందుకు చేస్తున్నారు. అంత స్టాక్ ను నిల్వ చేయడానికి మనకు సరిపోను గోడౌన్స్ ఉన్నాయా..? ఎందుకు సన్న రకం ధాన్యాన్ని రూ.2259/- చొప్పున అమ్మారు, ఎందుకని ఇప్పుడు సన్న బియ్యాన్నిక్వింటాలుకు రూ.5700/- పెట్టి కొనుగోలు చేస్తున్నారు.

17.ప్రస్తుతం ఓపెన్ మార్కెటులో సన్న బియ్యం కిలో రూ. 40 నుంచి రూ.42 కి మించి లేదు. మరి రూ.15 అదనంగా చెల్లించి కిలో రూ.57కు కొనుగోలు చేయడం వెనక మతలబు అవినీతి కాదా...గతంలో సన్న బియ్యం కోసం ఏ టెండర్ ఇంత ధర ఇవ్వలేదు, కిలో రూ.35 నుంచి రూ.37 కే కొనుగోలు చేసేవారు.

18.ఇప్పుడు ఏకంగా కిలో రూ.57కు కొనుగోలు చేశారు. అంటే ఒక క్వింటాకు రూ.1500 అదనంగా చెల్లిస్తూ, 22 లక్షల క్వింటాళ్ల బియ్యాన్ని కోనుగోలు చేయడం వల్ల మొత్తం రూ. 350 కోట్ల పై మాటే ఈ ప్రభుత్వంపై అదనపు భారం పడలేదా... ఇది కుంభకోణం కాదా.

ఇలా లెక్కకు మిక్కిలి అక్రమాలు, అవినీతి పౌరసరఫరాల శాఖలో జరుగుతుంటే ఓ రైతు బిడ్డగా నేను సహించలేక ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే...సంబంధిత శాఖ మంత్రిగారు ఎందుకని స్పందించడం లేదు. తన శాఖకు సంబధించి వస్తున్న ఆరోపణలపై వివరణ ఇచ్చి, వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యతల నుంచి మంత్రిగారు ఎలా తప్పించుకుంటారు. ఇది పూర్తిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యతారాహిత్యం కాదా .... ఈ అంశాలపై మంత్రి ఉత్తమ్ తో బహిరంగ చర్చకు నేను సిద్దం. ప్రతిపక్ష బిజెపి శాసన సభా పక్ష నేతగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. కాంగ్రెస్ సర్కారు పెద్దల బెదిరింపులకు భయపడేది లేదన్నారు. నేను ఈ లేఖలో నేను చేసినవి కొన్ని ఆరోపణలే. అసలు సివిల్ సప్లయాస్ శాఖలో జరుగుతున్న మరిన్ని అక్రమాలు, అవినీతి అంశాలు బహిర్గతం కావాల్సి ఉంది. వాస్తవాలేంటో ప్రజలకు తెలియాల్సి ఉంది. కాబట్టి నిజనిర్ధారణ కోసం పౌర సరఫరాల శాఖలో జరుగుతున్న అక్రమాలు, అవినీతిపై అఖిలపక్ష కమిటీ వేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నానని పేర్కొన్నారు. ఇట్టి లేఖను కేంద్రప్రభుత్వానికి కూడా పంపిస్తానని, అలాగే సిబిఐ చే విచారణ జరిపించాలని కోరుతానని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం చిట్టా చిత్త శుద్ధి ఉంటే నిజ నిర్ధారణ కేమిటి వేసి సిట్టింగ్ జర్జి చే విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు.

# అన్ని మెడికల్ సీట్లు ఇక్కడ బిడ్డలకే.. రేవంత్‌కు హరీశ్‌రావు సూచన



**-త్వరలో ప్రారంభం కానున్న మెడికల్ ప్రవేశాలు**
**-వంద శాతం సీట్లు తెలంగాణకే**
**-దీనిపై చర్యలు తీసుకోండి..**
**-విభజన చట్టంతో భారీగా సీట్లు కోల్పోయే అవకాశం**
**-నాన్ లోకల్ కోటాలో 520 సీట్లు**
**-అవి కూడా ఇక్కడ వారికే ఇవ్వాలి**
**-రేవంత్ సర్కార్ కు మాజీ మంత్రి హరీష్ రావు వినతి..**

హైదరాబాద్, మే 24 : తెలంగాణ రాష్ట్రం అవతరించి పదేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో వైద్య విద్య ప్రవేశాలకు సంబంధించి స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు, మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోట సీట్లు 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ వైద్యారోగ్య శాఖ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. జూన్ మూడో వారంలో అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతున్న క్రమంలో ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టత ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలి. లేదంటే వైద్య విద్య చదివే అవకాశాలను తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా కోల్పోతారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందున్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 1,900 సీట్లు ఉన్నాయి. ఇందులో 15 శాతం అన్ రిజర్వుడు కోటా అంటే 280 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోతారు. దీంతోపాటు నిమ్స్ సహా ఇతర మెడికల్ కాలేజీల్లోని దాదాపు 150 పీజీ సీట్లు కోల్పోతారు అని హరీశ్‌రావు వెల్లడించారు.

520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది

రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు 2014 నుండి కన్వీనర్ కోటాలో 15 శాతం సీట్లకు తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సైతం పోటీపడే వెసులుబాటు కల్పించారు. ఇదే విధానం కొనసాగితే, 2014 తర్వాత ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీల్లో కూడా 15 శాతం అన్ రిజర్వుడు కోటా అమలు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల దాదాపు 520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని నివారించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం, అన్ రిజర్వుడు కోటాను కేవలం పాత 20 మెడికల్ కాలేజీలకు మాత్రమే పరిమితం చేసిందని హరీశ్‌రావు తెలిపారు. దీనికోసం ఏపీ రీఆర్గనైజేషన్ ఆక్ట్, ఆర్టికల్ 371ఆ నిబంధనలకు లోబడి తెలంగాణ స్టేట్ మెడికల్/ డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్‌కు సవరణ చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం, 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేయడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ విద్యార్థులకు 520 మెడికల్ సీట్లు అదనంగా లభించాయి. అయితే ప్రస్తుతం జూన్ 2తో విభజన చట్టానికి కాలం చెల్లుతుండటంతో పాత మెడికల్ కాలేజీలోని 100 శాతం కన్వీనర్ కోటా సీట్లను కూడా తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు హరీశ్‌రావు.

ఎంబీబీఎస్ సీట్లు 8340..

తెలంగాణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు చేరువ చేయడంతో పాటు, తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేర్చించింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం. దీంతో తెలంగాణలో 2850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే, ఇప్పుడు 8340 సీట్లకు పెరిగింది. ఎంబీబీఎస్, పీజీ సహా ఇతర వైద్య విద్య అభ్యసించాలనుకునే తెలంగాణ బిడ్డలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే, స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వాలి. కన్వీనర్ కోటాలోని 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చూడాలి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని డాక్టర్ కావాలనుకునే వైద్య విద్యార్థుల అవకాశాలు మెరుగుపరచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# దొంగల ముఠా అరెస్ట్.. రూ.11.72 లక్షల సొత్తు రికవరీ- సీపీ శ్రీనివాస్



ఆదిలాబాద్, మే 24 : రామగుండం కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠా (7గురు నేరస్తులు)ను అరెస్ట్ చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. శనివారం నేరస్తులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పాగిడి కార్తీక్, తాటికొండ స్వామి చరణ్, పుప్పాల రాహుల్, గన్నవరం మధూకర్, కుర్సింగ ఈశ్వర్, మడావి రాము, వెద్మ ప్రవీణ్ అనే నేరస్తులు గత కొంత కాలంగా తాళం వేసి ఉన్న ఇండ్లను గమనిస్తూ రాత్రి వేళల్లో ఇనుప రాడ్లతో తాళాలను పగలగొట్టి ఇండ్లలోకి చొరబడి బంగారు, వెండి ఆభరణాలు, ఇతరత్రా సామాగ్రిని దొంగిలిస్తూ వాటిని విక్రయిస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అలా దొంగతనం చేసిన సొత్తును కరీంనగర్ కు వెళ్లి అమ్మేందుకు నిర్ణయించుకొని అదే ముఠాలోని నేరస్తుడైన మంచిర్యాల పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన స్వామిశరణ్ అలియాస్ మున్నా ఇంట్లో ఉన్నట్లు సమాచారం రాగా తమ సిబ్బంది అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా వారు చేసిన దొంగతనాలను ఒప్పుకున్నారన్నారు.

వీరి వద్ద నుండి రూ.9.22 లక్షల విలువ గల బంగారు ఆభరణాలు, రూ.60వేల విలువ గల వెండి ఆభరణాలు, రూ.50వేల విలువ గల బైక్, రూ.1.20 లక్షల విలువ గల టీవీ, హోమ్ థియేటర్, రూ.20వేల విలువ గల గిటార్, మొత్తం రూ.11.72 లక్షల విలువ గల సొత్తును రికవరీ చేయడం జరిగిందని చెప్పారు. జనవరి నెల నుంచి మే నెల వరకు జరుగుతున్న వరుస దొంగతనాలపై దృష్టి సారించిన పోలీస్ శాఖ సివిల్, సీసీఎస్ పోలీసులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, నేరస్తులను పట్టుకునేందుకు ఆ బృందం తమదైన శైలిలో కృషి చేసిందని, ఇందులో భాగంగానే ఈ నేరస్తులపై నిఘా పెట్టి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. నేరస్తులను పట్టుకునేందుకు విధుల్లో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు వారికి రివార్డులను అందించారు.

# శ్రీవారిని దర్శించుకున్న బీసీసీఐ కార్యదర్శి జై షా



తిరుపతి, మే 24 :కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనయుడు, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కార్యదర్శి జై షా ఇవాళ తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల విచ్చేసిన జై షాకు టీటీడీ వర్గాలు స్వాగతం పలికాయి.


స్వామి వారి దర్శనం తర్వాత సంప్రదాయబద్ధంగా ఆయనకు శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు. జై షా వెంట ఆయన తల్లి సోనాల్ షా కూడా ఉన్నారు. జై షా? ప్రస్తుతం బీసీసీఐ కార్యదర్శి మాత్రమే కాదు? ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు కూడా. ఇటీవలే మూడోసారి ఏసీసీ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టారు.

# నంద్యాల డోన్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం..ముగ్గురు వ్యక్తులు మృతి

అమరావతి మే 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా డోన్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉంగరాని గుండ్ల గ్రామ శివారులో ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు ముని, ప్రభాకర్, దశరతగా గుర్తించారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాలను డోన్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. కాగా.. ముని, ప్రభాకర్‌లు తుగ్గలి మండలం లింగనేని దొడ్డి వాసులుగా, దశరథ డోన్ మండలం చనుగొండ్ల వాసిగా పోలీసులు గుర్తించి.. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అయితే.. బైక్‌ను లారీ ఢీకొనడం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి చుట్టు పక్కలా సీసీ కెమెరాలు, సమీపంలోని టోల్‌గేట్ వద్ద పోలీసులు ఫుటేజీ సేకరించే పనిలో ఉన్నారు.


ఆహ్వానం

దివిసీమ మణిదీపం, తెలుగు భాషోద్యమ రథసారథి,
ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి
శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారికి
తెలుగు భాషాభిమానులందరూ కలిసి నిర్వహిస్తోన్న
68వ జన్మదిన మహోత్సవం
న్యూజెర్సీ (అమెరికా) అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమై, ప్రజాసేవలోనూ,
తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణలోనూ
శ్రీ మండలి బుద్ధప్రసాద్ సేవలను ప్రస్తుతిస్తూ తీర్మానించిన సందర్భంగా
అభినందన



సుప్రసిద్ధ సాహితీవేత్త కీ.శే. శ్రీరమణ రచన
విశ్వనాథ సాహిత్య అకాడెమీ ప్రచురణ
వ్యాసరమణీయం
కృతిసమర్పణ సభ




26-05-2024 ఆదివారం ఉ॥ 10-30 గంటలకు
గాంధీ క్షేత్రం, అవనిగడ్డ, కృష్ణాజిల్లా

కృతి స్వీకారం : శ్రీ మండలి బుద్ధప్రసాద్
ఆత్మీయ అతిథులు : శ్రీ బుర్రా సాయిమాధవ్, సుప్రసిద్ధ సినీ రచయిత
'గజల్ మ్యాస్ట్రో' శ్రీ గజల్ శ్రీనివాస్, ముమ్మారు ప్రపంచ రికార్డుల కర్త
శ్రీ వి. లక్ష్మణరెడ్డి, జన చైతన్య వేదిక
శ్రీ కొప్పర్తి రాంబాబు, AGM (Retd), ఇండియన్ బ్యాంక్
గౌరవ అతిథి : శ్రీ వాసిరెడ్డి విద్యాసాగర్, VIVA-VVIT అధ్యక్షులు
'వ్యాస రమణీయం' : గ్రంథ పరిచయం శ్రీ మోదుగుల రవికృష్ణ, కార్యదర్శి, విశ్వనాథ సాహిత్య అకాడెమీ
సభానిర్వహణ : డా॥ జి వి పూర్ణచందు, ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం
తెలుగు భాషాభిమానులందరికీ ఆహ్వానం
కృష్ణాజిల్లా రచయితల సంఘం
దివిసీమ సాహితీ సమితి

# రాష్ట్ర వనరులను దోచుకుని కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడింది

## -మాజీ మంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ మే 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేసి, రాష్ట్ర వనరులను దోచుకుని కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడిందని మాజీ మంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. తెలంగాణను నాశనం చేసింది మీరు కాదా.. అని కేటీఆర్, హరీశ్రావులను ఉద్దేశించి ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్లో కవిత రూ.వందల కోట్ల అవినీతికి పాల్పడి ఇప్పుడు తీహార్ జైల్లో ఊచలు లెక్క పెడుతున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతల అవినీతి, అక్రమాలు ప్రజల ముందు పెడతామని హెచ్చరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడారు. కేంద్రమంత్రి కిషన్రెడ్డి పత్రిక సమావేశాలు పెట్టి బీజేపీకి ఓటేయాలని అడుగుతున్నారని, తెలంగాణలో ఆ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు.

# కర్నూలు జిల్లాలో భారీ వర్షం.. గోనెగండ్లలో 4.4 సెం.మీ.ల వర్షపాతం నమోదు



అమరావతి, మే 24 : గోనెగండ్ల మండలంలో మెరుపులు, ఉరుములతో కూడిన భారీవర్షం కురిసింది. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు భారీ ఉరుములు మెరుపులతో ఈదుర గాలులతో భారీ వర్షం పడింది. మండలంలో 4.4 సెంటీమీటర్ల వర్షం పాతం నమోదయింది. ఈ భారీ ఈదురగాలులకు పెద్దపెద్ద చెట్లు వేర్లతో సహా నేలకొరిగాయి.

అంతేకాక మండలంలో హెచ్ కెరవాడీ పుట్టపాశం, వేముగోడు గంజహళ్లి, గ్రామాల్లో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకొరకడంతో విద్యుత్ వైర్లు తెగిపోయాయి. దీంతో ఆయా గ్రామాలలో విద్యుత్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మండలంలో 150 విద్యుత్ స్తంభాలు, 40 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు నేలకొరిగి విద్యుత్ శాఖకు దాదాపు 30 నుంచి 40 లక్షల నష్టం వాటిల్లినట్లు ఏఈ సుధాకర్ రావు తెలిపారు. వేమగోడు, పుట్టపాశం గ్రామాల మధ్యలో ఎమ్మిగనూరు కర్నూలుకు వెళ్లే ప్రధాన రహదారికి అడ్డంగా విద్యుత్ స్తంభాలు,చెట్లుబీ నేలకొరిగి పడటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్లను, విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు జెసిబిలితో తొలగించారు.

# సిఎస్ భూకబ్జా... ఆరోపించిన జనసేన నేత మూర్తి యాదవ్

అమరావతి, మే 24 : రాష్ట్రంలో ఎన్నికల హింసపై విచారణ జరుగుతుంటే సీఎస్ విశాఖలో భూ అక్రమాలకు పాల్పడుతున్నారని జనసేన నేత పీతల మూర్తియాదవ్ ఆరోపించారు.. నాలుగు రోజుల క్రితం భూముల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చి భోగాపురం ఎయిర్పోర్టుపై సమీక్ష అని చెప్పారన్నారు. విశాఖలో మూర్తి మీడియాతో మాట్లాడుతూ,

"నెల రోజుల్లో పదవీ విరమణ చేయనున్న సీఎస్ జవహర్రెడ్డి భారీగా భూఅక్రమాలకు తెరలేపారు. ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్ల విలువైన అసైన్డ్ భూములను కొట్టేశారు. ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అయ్యాకే భూముల మార్పిడి జీవో 596 ఇచ్చారు. ఆ జీవో ఆధారంగానే సీఎస్ కుమారుడు విశాఖలో 800 ఎకరాలకు పైగా భూములు చేజిక్కించుకున్నారు. 400 ఎకరాల ఎస్సీ, బీసీ అసైన్డ్ భూములను బినామీల పేరిట సొంతం చేసుకున్నారు. విశాఖ, విజయనగరం జిల్లాల్లోని అసైన్డ్ భూములపై కన్నేసి కుమారుడిని రంగంలోకి దింపారు. ఎకరం రూ.2 కోట్లు పలికే భూములను ఐదారు లక్షలకే జవహర్రెడ్డి ముఠా ఒప్పందాలు చేసుకుంది. వైకాపా ప్రభుత్వం మళ్లీ రాదన్న భయంతో హడావుడి రిజిస్ట్రేషన్లకు సిద్ధమయ్యారు. ఈసీ జోక్యం చేసుకొని అక్రమ భూరి జిస్ట్రేషన్లు నిలిపివేయాలి. రాష్ట్రవ్యాప్తంగా మార్చి నుంచి జరిగిన రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి. అసైన్డ్ భూములు కొట్టేసిన వైసిపి నేతలు, ఐఏఎస్లపై సీబీఐ విచారించాలి" అని మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు.

# సాంకేతికతతోనే కొత్త ఔషధాల ఆవిష్కరణను అనుమతించవచ్చు దీపక్ సుప్రా




మాదాపూర్, మే 24: సాంకేతికత ఆధారంగా వేగంగా, సమర్థవంతంగా, తక్కువ ధరకు కొత్త ఔషధాల ఆవిష్కరణను అనుమతించవచ్చని డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ సీఈఓ దీపక్ సుప్రా అన్నారు. మాదాపూర్లోని హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన డీఎక్స్ఎం 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ సీఈఓ దీపక్ సుప్రా, సీఐఎం డేటా సీఈఓ, అధ్యక్షుడు పీటర్ బిలెల్లో హాజరై మాట్లాడారు. మెషిన్ లెర్నింగ్ వంటి అనేక నూతన తరంగాల సాంకేతికతలతో, ఔషధ, మాలిక్యూలర్ డేటా రెండింటిలోను విస్తృతమైన డేటాను స్వయం చాలకంగా సంక్లిష్ట నమూనాలను రూపొందించడానికి ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ తరహా ప్రక్రియ ఆవిష్కరణను మరింత సులభతరం చేయనుండటంతో పాటు శరీరంలో మందులు ఏ విధంగా పనిచేస్తాయో అంచనా వేయడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఔషధాల ఆవిష్కరణ చాలా క్లిష్టమైన వ్యవహారమని, దీనికి 10 నుంచి 15 సంవత్సరాల సమయం పడుతుందన్నారు.

ఈ ప్రక్రియ చాలా ఖర్చుతో కూడుకున్నదన్నారు.

యూఎస్ 2 బిలియన్, 16 వేల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. మన ఆరోగ్య సంరక్షణ మొబైల్ ఫోన్లో ఉండటం, అతిపెద్ద డయాగ్నస్టిక్ పరికరం మన మొబైల్ అని పేర్కొన్నారు. బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్న రోగులకు రోగ నిర్ధారణ, చికిత్స ఎంపికలో వైద్యులకు సహాయం చేయడానికి రూపొందించబడిందని చెప్పారు. వ్యాధులను నిర్ధారించడంలో వైద్యులకు సహాయం చేయడానికి ఉపయోగించబడుతుందన్నారు. ఇద్దరు రోగుల డేటాపై పనిచేసే విప్లవాత్మక ఉత్పత్తులు యూజర్ ఫ్రెండ్లీ కానందున విఫలమైనట్లు తెలిపారు. పాశ్చాత్య దేశాల్లోనే కాకుండా భారతదేశంలో వ్యక్తీకరించిన మందులపై పరిశోధన జరుగుతున్నట్లు వివరించారు. క్లినికల్ ట్రయల్స్ ఉపయోగించే జంతువుల అనుకరణ మోడ్ల ద్వారా భర్తీ చేయవచ్చన్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. తయారీలో డిజిటలైజేషన్ను స్వీకరించడం వల్ల 2025 నాటికి భారతదేశ జీడీపీకి 1.04 ట్రిలియన్ డాలర్లు జోడించవచ్చని పేర్కొన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహాన్ని సూచిస్తుందన్నారు. దక్షిణ కొరియా తన లాభాల్లో 5.2 శాతం ఆర్అండ్ డీ కోసం ఖర్చు చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా భారతదేశం కేవలం 0.8 శాతం ఖర్చు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు, యువ వైద్యులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

## - తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు



ఖమ్మం, మే 24 :(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం- నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిజేఎస్, సిపిఎం, సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్ది తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యదిక మేజార్టీతో గెలిపించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యధర్శి గోపగాని శంకర్రావు పిలుపునిచ్చారు. నిన్న ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ. ..ప్రశ్నించే గోంతుకగా కేసిఆర్ నియంత ప్రభుత్వంపై పోరాడిన తీన్మార్ ను శాసన మండలి కి పంపించి తెలంగాణ నిరుధ్యోగుల పట్టభద్రుల తరపున మాట్లాడే అవకాశం ఇవ్వాలని తెలిపారు. తెలంగాణ జనసమితి శ్రేణులు తీన్మార్ మల్లన్నను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పాలేరు నియోజక వర్గం నాయకులు బెల్లంకొండ నాగేశ్వరరావు, యువజన నాయకులు భట్టు రాజేందర్ నాయక్, ఖమ్మం నగర నాయకులు డేవిడ్ తదితురులున్నారు.

# భారత వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్న నాసా

న్యూఢిల్లీ, మే 24 :భారతీయ వ్యోమగాములకు అమెరికాకు చెందిన నాసా శిక్షణ ఇవ్వనున్నది. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్కు వ్యోమగాములను పంపే ఉద్దేశంతో ఆ శిక్షణ ఉండనున్నట్లు భారత్లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెటి తెలిపారు. అమెరికా, ఇండియా మధ్య కమర్షియల్ స్పేస్ కాన్ఫరెన్స్ అన్న అంశంపై బెంగుళూరులో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా, భారత్ బిజినెస్ కౌన్సిల్ ఈ సమావేశాన్ని నిర్వహించింది. ఈ ఏడాది లేదా ఆ తర్వాత అయినా భారతీయ వ్యోమగాములకు నాసా అడ్వాన్స్డ్ శిక్షణ ఉంటుందని గార్సెటి తెలిపారు. త్వరలోనే సతీష్ ధావన్ సెంటర్ నుంచి నిసార్ శాటిలైట్ను ప్రయోగించనున్నట్లు ఆయన తెలిపారు. సహజవనరులు, పర్యావరణం, భూ ఉపరితలం, సహజ విపత్తులు, సముద్ర మట్టాలు, క్రయోస్పియర్ను పర్యవేక్షించే ఉద్దేశంతో నిసార్ను ప్రయోగించనున్నారు. నాసా, ఇస్రో సంయుక్తంగా నిసార్ శాటిలైట్ను పరీక్షించనున్నారు.

# ఏపీలో మావోయిస్టుల భారీ డంపు స్వాధీనం



కొత్తగూడెం క్రైం, మే 25 : పోలీసు బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు ఏజెన్సీ ప్రాంతంలో దాచిన భారీ డంపును సరిహద్దు ఆంధ్రప్రదేశ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శనివారం విలేకరులకు వెల్లడించారు.

ఏపీ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలో పోలీస్ బలగాలు మావోయిస్టుల కోసం కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో జీకే వీధి మండలం సీలేరు పోలీస్స్టేషన్ పరిధిలో గల పనసాలబండ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో మావోయిస్టుల డంపును పోలీసులు గుర్తించారు.

కూంబింగ్ నిర్వహించే పోలీస్ బలగాలను టార్గెట్ చేసి మావోయిస్టులు మందుపాతర పాతిపెట్టేందుకు వ్యూహం రచించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఆ ప్రాంతం నుంచి 6 స్టీల్ క్యారేజ్ ల్యాండ్ మైన్స్, రెండు డైరెక్షనల్ మైన్స్, పేలుడు పదార్థం(కేఈఎల్ కంపెనీ), 150 మీటర్ల విద్యుత్ వైరు, 5 కేజీల మేకులు, ఇనుప నట్లు, మావోయిస్టు పార్టీకి చెందిన సాహితీ రచన పుస్తకాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అల్లూరి జిల్లాలో మావోయిస్టులు దాచిన డంపులన్నింటినీ త్వరలోనే స్వాధీనం చేసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం డంపును రికవరీ చేసిన జి. మాడుగుల ఎస్సై ఏ.శ్రీనివాసరావు, సీలేరు ఎస్సై రామకృష్ణ, ఆర్ఎస్సై జాన్ రోహిత్లను ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు. సమావేశంలో చింతపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్పీ కె.ప్రతాప్ శివకుమార్ పాల్గొన్నారు.

# నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్లో సోషలిస్ట్ రిపబ్లిక్ ఆఫ్ శ్రీలంక యొక్క సివిల్ సర్వెంట్స్ కోసం 3వ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్



న్యూఢిల్లీ, మే 24 :సోషలిస్ట్ రిపబ్లిక్ ఆఫ్ శ్రీలంక యొక్క సీనియర్ సివిల్ సర్వెంట్ల కోసం 3వ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ న్యూ ఢిల్లీలోని నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ లో 24 వే 2024న విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి శ్రీలంక నుండి 41 మంది సీనియర్ సివిల్ సర్వెంట్ అధికారులు హాజరయ్యారు, వీరిలో అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీలు, అసిస్టెంట్ సెక్రటరీలు, డిప్యూటీ సార్జెంట్లు మరియు డైరెక్టర్లు మరియు ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమం శ్రీలంక నుండి 95 మంది పౌర సేవకులకు శిక్షణనిచ్చిన ఔఅఉఉ రికార్డుకు జోడించబడింది.

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చే 'దృష్టిలో ఉన్న సంస్థ'గా గుర్తించబడిన NCGG, అంతర్జాతీయ పౌర సేవకులకు క్లిష్టమైన శిక్షణను అందించడంలో అగ్రగామిగా కొనసాగుతోంది.

శ్రీ బి. శ్రీనివాస్, ఐఏఎస్ సెక్రటరీ, DARPG & DPPW, మరియు DG, NCGG, స్వాగత ప్రసంగం చేశారు. "గరిష్ట పాలన-కనీస ప్రభుత్వం" విధానంలో పౌరులకు మరియు ప్రభుత్వానికి మధ్య అంతరాన్ని తగ్గించడంలో సాంకేతిక పరివర్తన పాత్రను అతను నొక్కి చెప్పాడు. డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్ కింద డిజిటల్ ఎంపవర్మెంట్ మరియు డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో భారతదేశం యొక్క చొరవలను ఆయన హైలైట్ చేశారు మరియు అధికారులు వారి స్వంత దేశాలలో ప్రతిరూపణ కోసం భారతదేశం యొక్క ఉత్తమ పాలన నమూనాల నుండి నేర్చుకోవడంలో సహాయపడటానికి ప్రోగ్రామ్ రూపకల్పనను నొక్కి చెప్పారు.

తన చుట్టూ కూర్చున్న వ్యక్తులతో పోడియం వద్ద నిలబడిన వ్యక్తి వివరణ స్వయంచాలకంగా రూపొందించబడింది

సెషన్లో భూ సేకరణ, శ్రీలంక కోసం పబ్లిక్ పర్సనల్ సిస్టమ్, శ్రీలంకలో ఉన్నత మానవ అభివృద్ధి సూచిక ((HDI)) నిర్వహించడం మరియు శ్రీలంకలో కోవిడ్ అనంతర టూరిజం బూమ్ వంటి అంశాలపై పాల్గొనేవారి సమూహ ప్రదర్శనలు కూడా ఉన్నాయి. శ్రీ వి.శ్రీనివాస్ అంతర్దృష్టితో కూడిన ప్రదర్శనలను ఎంతో మెచ్చుకున్నారు.

కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ం.ఖ. సింగ్, ప్రోగ్రామ్లో కవర్ చేయబడిన అంశాల వైవిధ్యాన్ని హైలైట్ చేశారు, ఇందులో పాలన, డిజిటల్ పరివర్తన, అభివృద్ధి పథకాలు మరియు స్థిరమైన అభ్యాసాలు ఉన్నాయి. డెహ్రాడూన్లోని ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీ (ఎడఔఈం), ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఈఖీఎ), నోయిడాలోని సైబర్ సెక్యూరిటీ సెల్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ మరియు ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్తో సహా ప్రతిష్టాత్మక సంస్థల క్షేత్ర సందర్శనల యొక్క అవలోకనాన్ని ఆయన అందించారు. గురుగ్రామ్. పాల్గొనేవారు జిల్లా గౌతమ్బుద్ నగర్, ప్రధానమంత్రిసంఘాలయ మరియు ఐకానిక్ తాజ్ మహల్ను కూడా సందర్శించారు.

కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ను అసోసియేట్ ప్రొఫెసర్ మరియు కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.పి.సింగ్ పర్యవేక్షించారు. భండారి, అసోసియేట్ కోర్స్ కోఆర్డినేటర్ & ఫ్యాకల్టీ, ఎన్సిజిజి, మరియు శ్రీ సంజయ్ దత్ పంత్, ప్రోగ్రామ్ అసిస్టెంట్, ఎన్సిజిజి కన్సల్టెంట్ మరియు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఔఅఉఉ, శ్రీమతి. ఈ కార్యక్రమంలో ప్రిస్కా పాలీ మాథ్యూ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గజాలా హసన్ కూడా పాల్గొన్నారు.

# ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకనవుతా: ఏనుగుల రాకేశ్రెడ్డి

హైదరాబాద్, మే 24 : తనను గెలిపిస్తే ప్రజల సమస్యలపై పోరాడతానని నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ప్రజల గొంతుకగా ప్రశ్నిస్తానని తెలిపారు. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం నాడు రాకేశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. విద్యావంతులు, మేధావులు భవిష్యత్ గురించి ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రజలకు మంచి కోసం మేధావులు ఆలోచించి ఓటు వేయాలన్నారు.దేశంలో చట్టసభలకు గొప్ప గొప్ప మేధావులు వెళ్లారని, ఇప్పుడు ద్రోహులు, బ్లాక్ మెయిలర్లు పోటీ చేస్తున్నారని రాకేశ్ రెడ్డి అన్నారు. ఉద్యోగులు ఎలాంటి బెదిరింపులు లేకుండా పనిచేయాలని, ప్రశాంతంగా ఎవరి వ్యాపారాలు వారు చేసుకోవాలని.., దీనికి కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్కు మద్దతు తెలుపాలని కోరారు. ప్రజల తరఫున ప్రశ్నించే వారెవరు? ప్రభుత్వానికి తొత్తులుగా మారెవారెవరు అనేది గ్రహించాలని సూచించారు. తాను రైతు బిడ్డనని, బిట్స్ పిలానీలో గోల్డ్ మెడలిస్టునని చెప్పారు. అమెరికాలో ఏడేండ్లు ఉద్యోగం చేశానని, పుట్టినగడ్డ రుణం తీర్చుకునేందుకు సేవ చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అధికారం కోసం ఎప్పుడూ పాకులాడలేదని, ఒక ఆశయంతో వచ్చినట్లు చెప్పారు. బీజేపీలో ఉన్న కార్యకర్తలు కూడా తనతో పని చేశారని అన్నారు. తాను ఏ పార్టీలో పనిచేసినా ప్రజల పక్షాన ప్రజాసమస్యల కోసం పోరాడుతానని చెప్పారు. సమాజ భవిష్యత్ కోసం ఏ నాయకుడిని ఎన్నుకోవాలనేది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని కోరారు.

# బంగాళాఖాతంలో తుఫానుకు సంసిద్ధతను సమీక్షించేందుకు జాతీయ సంక్షోభ నిర్వహణ కమిటీ సమావేశమైంది

న్యూఢిల్లీ, మే 24 :బంగాళాఖాతంలో ఏర్పడనున్న తుపానుకు సంసిద్ధతను సమీక్షించేందుకు కేబినెట్ సెక్రటరీ శ్రీ రాజీవ్ గౌబా అధ్యక్షతన నేషనల్ క్రైసిస్ మేనేజ్మెంట్ కమిటీ (ఔఅఓఅ) ఈరోజు సమావేశమైంది.

డైరెక్టర్ జనరల్, భారత వాతావరణ విభాగం (ఎఓఆ), సెంట్రల్ బంగాళాఖాతంలో, ఖేపుపరా (బంగ్లాదేశ్)కి దక్షిణ-నైరుతి దిశలో 800 కి.మీ మరియు కానింగ్ (పశ్చిమ బెంగాల్)కి 810 కి.మీ దక్షిణంగా ఉన్న అల్పపీడనం యొక్క ప్రస్తుత స్థితిని కమిటీకి వివరించారు. ఇది ఈశాన్య దిశగా కదులుతూ మే 25 రాత్రికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. ఆ తర్వాత, ఇది దాదాపు ఉత్తరం వైపుగా కదులుతుంది మరియు మే 26 అర్ధరాత్రి సాగర్ ద్వీపం మరియు ఖేపుపరా మధ్య బంగ్లాదేశ్ మరియు అనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరాలను దాటుతుంది, ఇది మే 26 సాయంత్రం నుండి 110-120 కిమీ వేగంతో గంటకు 130 కిమీ వేగంతో తీవ్రమైన తుఫానుగా మారుతుంది.

పశ్చిమ బెంగాల్ ప్రధాన కార్యదర్శి తుఫాను ఆశించిన మార్గంలో జనాభాను రక్షించడానికి తీసుకుంటున్న సన్నాహక చర్యలు మరియు స్థానిక పరిపాలన తీసుకుంటున్న చర్యల గురించి కమిటీకి వివరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని, సముద్రంలో ఉన్న వారిని సురక్షిత బెర్త్లకు తరలించాలని సూచించారు. జిల్లా కంట్రోల్ రూమ్లను కూడా సక్రియం చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. తగిన షెల్టర్లు, విద్యుత్ సరఫరా, మందులు మరియు అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచారు.

# ఈనెల 27న ప్రత్యేక సెలవు.. ప్రభుత్వ ఉద్యోగులకు క్యాజువల్ లీవ్

హైదరాబాద్, మే 24 :ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గంలో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ సెలవు ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ మేరకు శుక్రవారం ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్ధిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రైవేట్ ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని చట్టంలో లేదని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సీఈవో సూచించారు. ప్రైవేట్ కంపెనీలు, వ్యాపార సంస్థలు తమ సిబ్బంది ఓటు వేసేందుకు వీలుగా షిఫ్టుల సర్దుబాటు లేదా ఆలస్యంగా వచ్చేందుకుగానీ, మధ్యలో వెళ్లి ఓటు వేసి వచ్చేందుకుగానీ అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కోరారు. ఈ మేరకు అన్నిసంస్థలు, కార్యాలయాలకు ఉత్తర్వులు జారీ చేశారు.

# కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసినబిజెపి ఓబీసీ నేతలు.. జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు.



కరీంనగర్, మే 24 : (నేటినిజం ప్రతినిధి) పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం కులాలకు జారీచేసిన ఓబీసీల ధ్రువీకరణ పత్రాలను కోర్టు రద్దు చేయడం హర్షనీయమని, మమత బెనర్జీ ప్రభుత్వానికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని భారతీయ జనతా పార్టీ ఓబీసీ నేతలు అన్నారు. పశ్చిమబెంగాల్లో ముస్లింలకు జారీచేసిన ఓబిసి సర్టిఫికెట్లను కలకత్తా కోర్టు రద్దు చేసి తీర్పును వెలువరించిన నేపథ్యంలో శనివారం బిజెపి ఓబీసీ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ నేతలు మాట్లాడుతూ 2010 సంవత్సరం లో పశ్చిమ బెంగాల్ లోని మమతా బెనర్జీ ప్రభుత్వం ముస్లింలకు ఓబీసీ సర్టిఫికెట్లు జారీ చేసిందని, దీంతో లక్షలాదిమంది ఓబీసీలకు తమకు అందాల్సిన ప్రయోజనాలు కోల్పోవాల్సి వస్తుందని, నిజమైన ఓబీసీలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఈ విషయంపై అనేక రోజులపాటు ప్రత్యేకంగా విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు 2010 నుండి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన ఓబిసి సర్టిఫికెట్లన్నీ క్యాన్సల్ చేసిందన్నారు. 2010 నుండి ముస్లింలకు జారీ చేసిన ఓబీసీ సర్టిఫికెట్లను మొత్తాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు సంచల తీర్పు ఇచ్చిందని, ఇది మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదన్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం ఓబీసీలపై ఉక్కు పాదం మోపుతూ, అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిందని , పైగా ముస్లింలకు ఓబిసి ధ్రువపత్రాలు అందించి అసలైన ఓబీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నేడు కోల్ కత్తా హైకోర్టు తీర్పుతో ఓబీసీలకు సరైన న్యాయం జరిగిందని, దేశంలో మమతా మెనర్జీ లా వ్యవహరించే ప్రభుత్వాలకు ఇది గుణపాఠం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి భోగ విజయభాస్కర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు, జెల్లోజి చిట్టిబాబు, ఏన్నం ప్రకాష్,అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, గుంజేటి శివకుమార్ ,పుప్పాల రఘు, ఎడమ సత్యనారాయణ, గర్దాస్ సతీష్ , సుధాకర్ పటేల్ ,వేణుగోపాల చారి వోడ్నాల కోటేశ్వర్ ,పొన్నల రాము బత్తిని మహేష్ గౌడ్, పసుల అభిలాష్ , రవీందర్ ,పర్వతం మల్లేశం ,సంపత్ ,ప్రవీణ్ ఓబీసీ మోర్చా జిల్లా మండల జోన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఓబిసి కమిటీ సభ్యులు , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాంచీలో ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ ఇంచార్జి గవర్నర్




న్యూఢిల్లీ, మే 24 :జార్ఖండ్ రాజధాని రాంచీలో తెలంగాణ ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గవర్నర్ రాధాకృష్ణన్ క్యూలైన్‌లో వచ్చి ఓటు వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ తాను ఓటు వేసి ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకున్నాను. ప్రతి పౌరుడు కూడా విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఓటు వేయడం ఒక హక్కు మాత్రమే కాదు, దేశానికి ప్రజాస్వామ్య కర్తవ్యం కూడా అని రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

జార్ఖండ్‌లోని 4 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఆరో విడతలో 6 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 58 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఆరో విడతలో ఉదయం 9 గం. వరకు 10.82 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

# రాత్రికి తుపానుగా మారనున్న తీవ్ర వాయుగుండం.. ఏపీలో రెండు రోజులు వర్షాలు!

అమరావతి, మే 24 :తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయు గుండం గంటలకు 17 కి.మీ. వేగంతో ఉత్తర దిశగా కదులుతున్నట్లు అమరావతిలోని వాతావరణ విభాగం తెలిపింది. ప్రస్తుతం ఇది పశ్చిమ బెంగాల్‌కు ఆగ్నేయంగా 480 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని.. శనివారం రాత్రికి ఇది తుపాను ( రెమాల్) గా మారే అవకాశం ఉందని పేర్కొంది. రేపు ఉదయానికి తీవ్ర తుపానుగా మారి.. అర్ధరాత్రి సమయంలో సాగద్ ద్వీపం –ఖేపుపారా వద్ద తీరం దాటుతుందని స్పష్టం చేసింది.

కాగా, రాజస్థాన్ నుంచి విదర్భ, తెలంగాణ మీదుగా బంగాళాఖాతం వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. దీని ప్రభావంతో ఏపీ, తెలంగాణ, మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే రెండు రోజుల పాటు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు కరుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మత్స్యకారులు సోమవారం వరకు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని చెప్పింది.

శనివారం సాయంత్రం 6 గంటల నాటికి అనంతపురం రాయదుర్గంలో 38.5మిమీ, విజయవాడ తూర్పులో 34.5మిమీ, గుంటూరు జిల్లా తాడేపల్లిలో 30.5మిమీ, ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో 30.5మిమీ, విజయవాడ సెంట్రల్ లో 30.2మిమీ, కృష్ణా జిల్లా ఉంగుటూరులో 29.2మిమీ, ఏలూరు జిల్లా నూజివీడులో 27.2మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 25 ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడినట్లు తెలిపారు.

# కేసీఆర్ దృఢమైన సంకల్పానికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఒక ఉదాహరణ : కేటీఆర్

హైదరాబాద్, మే 24 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ విద్యుత్ ఉత్పత్తికి సిద్ధమవుతోంది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న ఈ ప్లాంటులో రెండు యూనిట్లలో బాయిలర్లను మండించే ప్రక్రియ (లైటప్) కొద్దిరోజుల క్రితం విజయవంతంగా పూర్తయింది. దీంతో జెన్‌కో అధికారులు అక్టోబర్ 10 నాటికి 800 మెగావాట్ల సామర్థ్యం గల ఈ రెండు యూనిట్ల నుంచి విద్యుదుత్పాదన ప్రారంభిం చాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషనుపై ట్వీట్ చేశారు. యాదాద్రి పవర్ స్టేషన్‌లో ఒకటి, రెండు యూనిట్లలో బాయిలర్ లైట్ ప్రక్రియ విజయవంతమైందని గత వారం ఇంజినీర్లు చెప్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కేసీఆర్ దృఢ సంకల్పానికి వైటీపీఎస్ ఒక అద్భుతమైన ఉదాహరణ అని పేర్కొన్నారు. మొత్తం 4 వేల మెగావాట్ల సామర్థ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నడుపుతున్న దేశంలోనే అతిపెద్ద థర్మల్ పవర్ ప్లాంట్ వైటీపీఎస్ అని చెప్పారు. వైటీపీఎస్ నిర్వహణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీహెచ్ఈఎల్‌కు అప్పగించింది. ఈ ప్రాజెక్టు విలువ రూ. 20,400 కోట్లు అని పేర్కొన్నారు. 2014లో కేవలం 7,770 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం నుండి, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో విద్యుత్ స్థాపిత సామర్థ్యాన్ని దాదాపు 20,000 మెగావాట్లకు పెంచింది. మన దేశ చరిత్రలో అసమానమైన విజయగాథ ఇది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# 'ఆది'కి మంత్రి పీఠం దక్కేనా...

## త్వరలో మంత్రి వర్గ విస్తరణ –ప్రముఖంగా వినిపిస్తున్న 'ఆది' పేరు

రాజన్న సిరిసిల్ల, మే 24 :(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ త్వరలో జరగనుంది. ఈ నేపథ్యంలో వేములవాడ ఎమ్మెల్యే,విప్ ఆది శ్రీనివాస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి దక్కే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ నాయకులుగా ఉన్నారు.కరడు గట్టిన కాంగ్రెస్ వాదిగా ఆదికి పేరుంది.

పైగా ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హితుడూ,సన్నిహితుడు కూడా. తెలంగాణ 119 మంది శాసనసభ్యులు ఉన్నారు.

ఈ లెక్కన ముఖ్యమంత్రితో కలిపి మొత్తం 17 మంది మంత్రులు ఉండాలి. ప్రస్తుతం 11 మంది మంత్రులే ఉన్నారు.మంత్రి వర్గ విస్తరణలో మరో ఆరుగురికి చోటు దక్కనుంది.

మంత్రి వర్గ విస్తరణ లో కొత్తవారికీ, పార్టీ సిద్ధాంతాలనూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలనూ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగిన వాళ్ళకూ, వాళ్ళ వాళ్ళ సామాజిక వర్గానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతను బట్టి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని తెలుస్తోంది. మున్నూరు కాపు వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్ కు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. ఆది శ్రీనివాస్ ఓడినా,గెలిచినా ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో అండదండగా ఉండే జనం మెచ్చిన జననేత. మీడియా చర్చల్లో తరచుగా పాల్గొంటూ,ప్రతి పక్షాల ప్రశ్నలకు ధీటైన జవాబులు చెబుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బలంగా ఏకరువు పెడుతూ, తన వాణిని వినిపిస్తూ వస్తున్నారు.

సిరిసిల్లా ప్రాంతం నుండి ఇంతవరకూ బీసీలెవరూ మంత్రులు కాలేదు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైనశైలిలో,ఒరవడితో తీసుకోబోయే నిర్ణయంతో ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఖచ్చితంగా దక్కుతుందని రాజకీయ విశ్లేషకులూ,మేధావులూ, కాంగ్రెస్ నాయకులూ, కార్యకర్తలు భావిస్తున్నారు.

# చైనా ఈవీ కార్ల నుంచి టఫ్ ఫైట్.. మోడల్ వై ఉత్పత్తి తగ్గించిన టెస్లా..?!




న్యూఢిల్లీ, మే 24 : గ్లోబల్ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా.. చైనాలో తన ఫ్లాగ్ షిప్ కారు 'మోడల్ వై ఈవీ' ఉత్పత్తి తగ్గించాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రముఖ వార్తా సంస్థ 'రాయిటర్స్' కథనం ప్రకారం ఈ ఏడాది మార్చి నుంచి జూన్ మధ్య కనీసం 20 శాతం కార్ల ఉత్పత్తి తగ్గించాలని టెస్లా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. గత నెల వరకూ చైనాలో అమ్ముడైన టెస్లా కార్లలో 'మోడల్ వై ఈవీ' వాటా దాదాపు 77 శాతం కావడం గమనార్హం. దీనికి చైనా ఈవీ కార్ల తయారీ సంస్థ 'బీవైడీ' నుంచి టెస్లాకు గట్టి పోటీ ఎదురవుతున్నట్లు తెలుస్తున్నది.

షాంఘైలోని గిగా ఫ్యాక్టరీలో మోడల్ వై, ఇతర ఎలక్ట్రిక్ కార్లను టెస్లా తయారు చేస్తోంది. అమెరికా తర్వాత చైనాలోనే అత్యధికంగా కార్లను ఉత్పత్తి చేస్తోంది టెస్లా. 'మోడల్ వై' తర్వాత మోడల్ 3 ఎలక్ట్రిక్ కార్లు కూడా చైనాలో విక్రయిస్తోంది. ఇటీవల కాలంలో చైనా ఎలక్ట్రిక్ కార్ల నుంచి గట్టి పోటీ ఎదురు కావడంతో టెస్లా తన కార్ల సేల్స్ పెంచుకోవడానికి ధరలు తగ్గించాల్సిన పరిస్థితి నెలకొంది. చైనాలో 'మోడల్ వై' కార్ల ఉత్పత్తి తగ్గింపు విషయమై టెస్లా అధికారికంగా వెల్లడించలేదు. కానీ, మార్చి– జూన్ మధ్య 'మోడల్ వై' కార్ల తయారీ తగ్గించిందని రాయిటర్స్ కు టెస్లా సన్నిహిత వర్గాలు తెలిపాయి.

చైనా అసోసియేషన్ ఆఫ్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సీఏఏఎం) వెల్లడించిన గణాంకాల ప్రకారం మార్చిలో మోడల్ వై ఈవీ కార్ల ఉత్పత్తి 49,498, ఏప్రిల్‌లో 36,610 కార్లకు తగ్గాయి. గత నెలాఖరు వరకూ చైనాలో 2.87 లక్షల ఈవీ కార్లను టెస్లా తయారు చేసింది. కానీ ఇది గతేడాదితో పోలిస్తే ఐదు శాతం తక్కువే. ఇదిలా ఉంటే, ఇదే కాలంలో 'మోడల్ 3 ఈవీ' కార్ల ఉత్పత్తి 10 శాతం పెరగడం గమనార్హం.

ఇటీవలి కాలంలో చైనాలో టెస్లా కార్ల విక్రయాలు తగ్గాయి. గత నాలుగు నెలల్లో ఎలక్ట్రిక్, ప్లగ్–ఇన్ హైబ్రీడ్ సెగ్మెంట్లలో కార్ల ఉత్పత్తి దాదాపు ఏడు శాతం తగ్గింది. 2021 నాటి ధర కంటే మోడల్ వై కారు ధర తగ్గించేసింది టెస్లా. సేల్స్ పెంచుకోవడానికి మోడల్3 కారుకు జీరో ఫైనాన్సింగ్ స్కీమ్ ఆఫర్ చేసింది. ఇక ఈ ఏడాది ఆరు లక్షలకు పైగా కార్లను విక్రయించాలని టెస్లా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నా తన వార్షిక ఔట్ లుక్ సవరించే అవకాశాలు ఉన్నాయి.

# మృతురాలి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ



రాజన్న సిరిసిల్ల, మే 24 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని బాలానగర్ మాజీ ఎంపీటీసీ తుమ్మ లూర్దు రెడ్డి తల్లి తుమ్మ అన్నమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట రాయపు రెడ్డి, బాలస్వామి రెడ్డి, భరత్ రెడ్డి, గుడిసె దేవరాజు, విజయ్ యాదవ్, అజీమోద్దిన్ తదితరులు ఉన్నారు.

# సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్

## –కానిస్టేబుల్ శ్రీనివాస్ కు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందన

రాజన్న సిరిసిల్ల, మే 24 :(నేటినిజం ప్రతినిధి): హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిన ఓ మహిళకు తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న గడ్డమీది శ్రీనివాస్ సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు.

తండ్రి శంకర్ మరణ వార్త విని గుండె పోటుకు గురై కుప్పకూలిన సిరిసిల్ల పట్టణానికి చెందిన గాంధీ నగర్ కు చెందినా చిలగాని అనూహ్య అనే మహిళా

ఇంట్లో నుండి కేకలు వినబడడంతో వెంటనే స్పందించి ఇంట్లోకి పరిగెత్తుకు వెళ్ళి ఆమెకు సీపీఆర్ చేశాడు.

ఆక్కడ ఏం జరిగిందో ఇంట్లో వాళ్లు గమనించేలోపే, అక్కడే ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించారు. ఆమెకు గుండెపోటు వచ్చినట్టు గుర్తించి వెంటనే సీపీఆర్ చేశారు. అనంతరం సమీపంలోని ఆస్పత్రికి తన సొంత వాహనంలో తరలించారు. కానిస్టేబుల్ చాకచక్యంతో ఆమె ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం ఆమెకు తారక రామారావు హాస్పటల్ లో మెరుగైన చికిత్స అందిస్తున్నారన్నారు.

సీపీఆర్ చేసి మహిళ ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఈ సందర్భంగా పలువు అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భేటీ



రాజన్న సిరిసిల్ల, మే 24 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ విదేశీ పర్యటన ముగించుకొని నేరుగా సీఎం రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఆహ్వానించి, అభినందనలు తెలిపారు. దుబాయ్ పర్యటనపై ఆది శ్రీనివాస్ తో చర్చించారు.

# జిద్, చల్తే రెహ్నే కి' ట్యాగ్‌లైన్‌తో పారగాన్ ప్రచారం

హైదరాబాద్, మే 24 :భారతదేశంలో ప్రముఖ పాదరక్షల బ్రాండ్ పారగాన్ 'జిద్, చల్తే రెహ్నే కి' ట్యాగ్‌లైన్‌తో ప్రచారం ప్రారంభించింది. పాదరక్షల మార్కెట్లో ఈ బ్రాండ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో ఈ మేక్‌ఓవర్తో వస్తుంది. ఈ ప్రయాణం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి నుంచి స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల వరకు.. కొత్త భారతదేశాన్ని రూపొందించే రోజువారీ హీరోలుగా ఉన్న అనేక మంది భారతీయ శ్రామికశక్తి సంకల్పాన్ని ఈ బ్రాండ్ గౌరవిస్తుంది. ఈ సందర్భంగా పారగాన్ ఎగ్జిక్యూటివ్ వీపీ సచిన్ జోసెఫ్ మాట్లాడుతూ 'జిద్ చల్తే రెహ్నే కి" భారత ప్రజలను నిర్వచించే అద్భుతమైన స్థితిస్థాపకత, ధైర్యం, అంతులేని ఆశావాదాన్ని గౌరవిస్తూ పారగాన్ ప్రధాన విలువలను కలిగి ఉందన్నారు. ఈ ప్రచారం ద్వారా ప్రజల పక్షాన నిలబడేందుకు మా నిబద్ధతను నిర్ధారిస్తుందన్నారు. ఓదార్పు, మద్దతును అందించడం ద్వారా ఈ లక్షణాలను వ్యక్తీకరించే రోజువారీ హీరోలతో మళ్లీ కనెక్ట్ అవుతున్నామని తెలిపారు. బ్రాండ్‌తో ప్రజలకు ఉన్న భావోద్వేగ సంబంధాన్ని దృష్టిలో ఉంచుకుని, కోర్‌పై తిరిగి దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు. మా కొత్త సృజనాత్మక భాగస్వామి టర్మెరిక్‌తో మా మార్కెట్‌లకు, కచ్చితమైన సందేశాన్ని అందించగలిగామన్నారు. ఈ సందర్భంగా టర్మెరిక్ సీఈవో రాహుల్ గుహ మాట్లాడుతూ ఇది రీపొజిషనింగ్ ఎక్సర్‌సైజ్ కాదన్నారు. ఈ ప్రచారం ద్వారా పారాగాన్ వారి నుంచి ప్రేరణ పొందిందని, వారి పట్ల శ్రద్ధ వహిస్తుందని, వారి కష్టాలను గుర్తించిందని ప్రజలకు తెలియజేయడం మా లక్ష్యమన్నారు.


## తెలంగాణ సారస్వత పరిషత్తు

తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్

ఆహ్వానం



మాతృమూర్తి శ్రీమతి కోడూరు శాంతమ్మ స్మారక

**బాల సాహిత్య సమ్మేళనం**

2024 మే 29, 30 తేదీల్లో

వేదిక : డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం
తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణం
తిలక్‌రోడ్, అబిడ్స్, హైదరాబాద్

**మొదటి సదస్సు**
మధ్యాహ్నం 2 గంటలకు
**'బడిలో తెలుగు భాష' చర్చా గోష్ఠి**

విశిష్ట అతిథి
డా. దాసరి వెంకట రమణ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత

అధ్యక్షులు
డా. వి.ఆర్. శర్మ ప్రముఖ బాలసాహితీవేత్త

పాల్గొనే ప్రముఖులు
శ్రీ బద్రి కూర్మారావు, డా. చిట్యాల దేవేంద్రప్ప, శ్రీ పుల్లా రామాంజనేయులు, డా. శారదా హన్మాండ్లు, డా. తూర్పింటి నరేష్ కుమార్, శ్రీమతి బాలబోయిన రమాదేవి, శ్రీ కూకట్ల తిరుపతి, శ్రీ గోపగాని రవీందర్, శ్రీమతి త్రిపురారి పద్మ, శ్రీమతి జి. శ్రీమతి, శ్రీ శీలం భద్రయ్య, శ్రీ గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ, శ్రీ సయ్యద్ షఫీ, శ్రీ చక్రవర్తుల శ్రీనివాస్, శ్రీ అక్షరం ప్రభాకర్, శ్రీ అరుణ బట్టువార్, శ్రీ కొందూరు పోతన

సమన్వయ కర్త : డా. ఉప్పల పద్మ అధ్యాపకులు,రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి

సాయంత్రం 4 గంటలకు
**రెండవ సదస్సు**
**"పత్రికలు – బాలసాహిత్యం' చర్చా గోష్ఠి**

అధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు 'నేటి నిజం' సంపాదకులు
విశిష్ట అతిథి : శ్రీ మణికొండ వేదకుమార్ 'బాల చెలిమి' సంపాదకులు

పాల్గొనే బాలల పత్రిక సంపాదకులు, పత్రికా రచయితలు
శ్రీ టి. వేదాంత సూరి (మొలక), శ్రీ యన్.కె. బాబు (నాని), శ్రీ రాజా (చెకుముకి), శ్రీ ప్రభాకర్ (చంపక్), డా. బి. మనోహరి (మూసి), శ్రీ పొత్తూరి సుబ్బారావు (సాహితీ కిరణం), డా. నెమిలేటి కిట్టన్న (బాలల నేస్తం), శ్రీమతి రత్నమాధవి (గడుగ్గాయి), శ్రీ కంతేటి చంద్రప్రతాప్

సమన్వయకర్త : శ్రీ కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి ప్రముఖ బాలసాహితీవేత్త

సాయంత్రం 6 గంటలకు
**మూడవ సదస్సు**
**'కథ చెప్పే కళ'**

అధ్యక్షులు
శ్రీ చొక్కాపు వెంకటరమణ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత

విశిష్ట అతిథి
శ్రీమతి కన్నెగంటి అనసూయ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత

పాల్గొనే కథకులు
డా. ఎం. హరికిషన్, శ్రీ ఎన్నవెళ్ళి రాజమౌళి, శ్రీ వంగపల్లి పద్మ, శ్రీమతి మనోజ, శ్రీమతి దివ్య, శ్రీమతి ఎ. ప్రమీల, శ్రీమతి సమ్మెట ఉమాదేవి, శ్రీ టి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీమతి కృష్ణ చైతన్య

సమన్వయ కర్త :శ్రీమతి రమాదేవి కులకర్ణి ప్రముఖ కవయిత్రి

30వ తేది ఉదయం 10గంటకు
**నాల్గవ సదస్సు**
**"లలిత కళా పరిచయం"**

అధ్యక్షులు : శాంతా రావు బాల వికాసకారులు
విశిష్ట అతిథి : డా. జి. అమృతలత విద్యావేత్త, ప్రముఖ రచయిత్రి

ప్రసంగాంశాలు – వక్తలు
సంగీతం - శ్రీమతి మాడభూషిణి రాజ్యలక్ష్మి సంగీత విద్వాంసురాలు
నృత్యం - కోకా విజయలక్ష్మి ప్రముఖ నర్తకి, నాట్యగురువు
నాటకం - శ్రీ బీచరాజు శ్రీధర్ ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు
చిత్రలేఖన శిల్పకళ - శ్రీ జె. వెంకటేశ్వర్లు (జెవి) ప్రముఖ చిత్రకారులు, జెఎన్టీయూ అధ్యాపకులు
జానపద కళలు - శ్రీ గజవెల్లి ఈశ్వర్ తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల అధ్యాపకులు

సమన్వయకర్త : శ్రీ కోకిల నాగరాజు అధ్యాపకులు, కళాకారులు

మధ్యాహ్నం 12 గంటలకు
**ఐదవ సదస్సు**
**"బాల సాహిత్యం – ప్రమాణాలు"**

అధ్యక్షులు : శ్రీమతి ముంజులూరి కృష్ణకుమారి ప్రముఖ బాలసాహితీవేత్త
విశిష్ట అతిథి: శ్రీమతి మాడభూషి లలితా దేవి కన్వీనర్, మాడభూషి రంగాచార్య స్మారకట్రస్టు

పాల్గొనే బాలసాహితీవేత్తలు
శ్రీ టి.వి. రామకృష్ణ, డా. గంగిశెట్టి శివకుమార్, డా. కందేపి రాణి ప్రసాద్, డా. సిరి, డా. సాగర్ల సత్తయ్య, శ్రీ ఉండ్రాళ్ళ రాజేశం, శ్రీ పుప్పాల కృష్ణమూర్తి, డా. బి.వి.ఎన్. స్వామి, శ్రీ పైడిమర్రి రామకృష్ణ, శ్రీ మాచిరాజు కామేశ్వరరావు, శ్రీ ఆర్.సి. కృష్ణస్వామి, శ్రీ కొత్తపల్లి సురేశ్

సమన్వయకర్త : డా. అమరవాది నీరజ బాల సాహితీవేత్త

భోజన విరామం

**ఆరో సదస్సు**
మధ్యాహ్నం 2.30 గంటలకు
**"బాల సాహిత్యం – గ్రంథాలయాలు"**

అధ్యక్షులు : శ్రీ సి.ఎ. ప్రసాద్ బాల సాహితీవేత్త
విశిష్ట అతిథి : శ్రీ శీల అవిలేను స్వచ్ఛంద గ్రంథాలయ నిర్వాహకులు

పాల్గొనే బాల సాహితీవేత్తలు, గ్రంథాలయ నిర్వాహకులు
డా. వాసరవేణి పర్శరాములు, శ్రీ డి. ప్రవీణ్ శర్మ, శ్రీ కందుకూరి భాస్కర్, శ్రీ రాచర్ల రమేష్, శ్రీ ఎస్. వెంకటనారాయణ, శ్రీమతి సబ్బని సుమిత్రాదేవి, శ్రీ కిలపర్తి దాలినాయుడు, శ్రీ కూచిమంచి నాగేంద్ర, శ్రీ పోరెడ్డి అశోక్, శ్రీ మెందు మహేశ్వర్, శ్రీమతి గద్వాల కిరణ్ కుమారి, శ్రీ దుర్గం బైతి

సమన్వయం : డా. కాసర్ల నరేష్ రావు బాల సాహితీవేత్త, రచయిత

సాయంత్రం 4.30 గంటలకు
**సమాపనోత్సవం**

అధ్యక్షులు
ఆచార్య ఎల్లూరి శివారెడ్డి
అధ్యక్షులు, తెలంగాణ సారస్వత పరిషత్తు

ముఖ్య అతిథి
శ్రీమతి ఎం. రాధారెడ్డి
డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మండలి (ఎస్.సి.ఈ.ఆర్.టి.)

విశిష్ట అతిథి
శ్రీమతి పాలడుగు సరోజినీ దేవి
సంయుక్త సంచాలకులు, మోడల్ స్కూల్స్, తెలంగాణ ప్రభుత్వం

గౌరవ అతిథి
డా. పత్తిపాక మోహన్
దక్షిణప్రాంత అధికారి, నేషనల్ బుక్ ట్రస్ట్, భారత ప్రభుత్వం

ఈ కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

డా. జె. చెన్నయ్య
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సారస్వత పరిషత్తు

5 / 7


Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com